# పోలీస్ గేమ్స్‌లో బంగారు పతకాలు సాధించిన ఏసిపిని ఘనంగా సన్మానించిన మాస్టర్ క్రీడాకారులు




**హుజురాబాద్, మే16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరిగిన అఖిల భారతీయ పోలీస్ క్రీడా పోటీల్లో హుజూరాబాద్ ఏసిపి వి. మాధవి టేబుల్ టెన్నిస్, బ్యాట్మెంటన్ లలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించిన సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు శనివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల గుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు మాట్లాడుతూ పోలీస్ శాఖ విధినిర్వాహనలో బిజీ గా ఉంటూ ప్రజలకు నిరంతం సేవలందించడంతో పాటు, తనకున్న క్రీడారంగం పట్ల మక్కువతో సాధన చేస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించడం గర్వ కారణమని అన్నారు. ఏసిపి మాధవి మహిళలకే కాకుండా నేటి యువతకు ఆదర్శమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా తమకు ఉన్న నైపుణ్యాన్ని రుజువు చేసుకోవడానికి మంచి వేదికను తెలిపారు. రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ మారేపల్లి మొగిలయ్య, అంతర్జాతీయ క్రీడాకారులు వంతడుపుల రఘు, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మంద జగన్, మామిండ్ల మల్లయ్యలు పాల్గొన్నారు.